‘గణతంత్ర’ స్ఫూర్తి.. అందరిలో ప్రదీప్తి


పలమనేరు: గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే వెంకటేగౌడ, అధికారులు, ప్రజాప్రతినిధులు


కుప్పం: గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ చైర్మన్ తదితరులు


శాంతిపురం: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..

గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని పుంగనూరు, పలమనేరు, కుప్పం నియోజకవర్గాల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కాలేజీలు, సచివాలయాలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. జాతీయ పతాకాలను ఎగురవేసి స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను కీర్తించారు.

పుంగనూరు: పుంగనూరు కోర్టు ఆవరణలో న్యాయమూర్తులు వాసుదేవరావు, కార్తీక్, సింధు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ అలీమ్‌బాషా, కమిషనర్ నరసింహప్రసాద్ జాతీయజెండాను ఎగురవేశారు. స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను స్మరించారు. అలాగే పట్టణంలో నిత్య జాతీయ గీతాలాపన కార్యక్రమంలో కమిటీ సభ్యులతో పాటు ఆయాప్రాంతాల ప్రజలు పాల్గొని జనగణమన ఆలపించారు. పోలీస్‌స్టేషన్‌లో సీఐ రాఘవరెడ్డి, తహసీల్దార్ సీతారామన్, మార్కెట్ కమిటీలో చైర్మన్ అమరనాథరెడ్డి తమ కార్యాలయాల్లో పతాకావిష్కరణ చేశారు. అలాగే రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమి పాఠశాలలో విద్యార్థులు స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలో వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోనూ గణతంత్ర వేడుకలు కోలాహలంగా నిర్వహించారు.

చౌడేపల్లెలో..

చౌడేపల్లె: ఎంపీడీఓ సుధాకర్, తహసీల్దార్ మాధవరాజు, ఎంపీపీ రామమూర్తి, ఎంఈఓ కేశవరెడ్డి, వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం నరోత్తమరెడ్డి, బోయకొండ ఆలయ చైర్మన్ నాగరాజారెడ్డి, ఈఓ చంద్రమౌళి, సీఐ కృష్ణారెడ్డి తదితరులు తమ కార్యాలయాల వద్ద గణతంత్ర దినోత్సవం నిర్వహించారు.

సోమలలో..

సోమల: తహసీల్దార్ శ్యాంప్రసాద్ రెడ్డి, ఎంపీపీ ఈశ్వరయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ అమాస మోహన్, చైర్‌పర్సన్ అరుణమ్మ, మాజీ చైర్మన్ నాగేశ్వరరావు, ఎస్‌ఐ వెంకట నరసింహులు,ఏపీఓ దినకర్ బాబు, ఎంఈఓ-2 శివరత్నమ్మ తమ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే 15 పంచాయతీ కార్యాలయాలు, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల వద్ద సర్పంచులు, ఎంపీటీసీలు, స్కూల్ కమిటీ చైర్మన్లు జెండా ఆవిష్కరణ చేశారు. వైస్ ఎంపీపీలు ప్రభాకర, సయ్యద్ బాషా, మాజీ సర్పంచ్ శ్రీరాములు, మాజీ ఎంపీటీసీ రమణయ్య, వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.





సదుం: ఎంజేపీలో బహుమతులు అందజేస్తున్న పెద్దిరెడ్డి, పుంగనూరు: మండల పరిషత్ కార్యాలయంలో.., గుడుపల్లె: పీఈఎస్‌లో.., కుప్పం: ద్రవిడ వర్సిటీలో గౌరవ వందనం సమర్పిస్తున్న వీసీ మధుజ్యోతి

సదుంలో..

సదుం: ఎంజేపీ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ శ్రీనివాసులరెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి జెండా ఆవిష్కరించారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ మారుతి, ఎంపీడీఓ కార్యాలయంలో జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ యల్లప్ప, ఎంపీడీఓ వరప్రసాద్, సీహెచ్‌సీలో అభివృద్ధి కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, డాక్టర్ పుష్పకుమారి జెండా ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. జెడ్పీ హైస్కూల్‌లో స్వామి నిర్మాలానంద ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేశారు. సచివాలయాల్లోనూ వేడుకలు నిర్వహించారు.

పులిచెర్లలో..

పులిచెర్ల(కల్లూరు): మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి , పార్టీ మండల కన్వీనర్ నాదమునిరెడ్డి, సింగిల్‌విండోలో జిల్లా ప్రింటింగ్ ప్రెస్ చైర్మన్ మురళీమోహన్‌రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ రవిప్రకాష్ రెడ్డి, పీహెచ్‌సీలో మెడికల్ ఆఫీసర్, పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, స్కూళ్లలో పేరెంట్స్ కమిటీ చైర్మన్లు జాతీయ పతాకం ఆవిష్కరించారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, తహసీల్దార్ అమరనాథ్, ఎస్‌ఐ కృష్ణయ్య, సింగిల్‌విండో అధ్యక్షుడు హరినాథరెడ్డి, ఎంఈఓ ఇందిర తమ కార్యాలయాల్లో, కేజీబీవీలో ఎస్‌ఓ సుజాత, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ సరళ, గ్రామ సచివాలయాల్లో సర్పంచులు ఇబ్రహీంఖాన్, సి.అరుణమ్మ, నాగిరెడ్డి, సుధారాణి, జీవలత, హేమలత జాతీయ జెండాలను ఎగుర వేశారు. విద్యార్థులు దేశ నాయకుల వేషధారణలో రొంపిచెర్లలో ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీఓ రాజేంద్ర, ఎంఈఓ శ్రీనివాసులు, డీటీ లోకేష్, ఆర్‌ఐ అబ్దుల్ ఖాదర్, కార్యదర్శులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

పలమనేరు నియోజకవర్గం

పలమనేరు: మున్సిపల్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే వెంకటేగౌడ, చైర్‌పర్సన్ చాముండేశ్వరితో కలసి జెండాను ఎగురవేశారు. బాపూజీ పార్కులో నేతాజీ, మహాత్మాగాంధీ, మెయిన్‌రోడ్డులోని అంబేడ్కర్, నెహ్రూ విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళుర్పించి ఎమ్మెల్యే మాట్లాడారు. ఎందరో త్యాగధనుల వల్లే దేశానికి స్వాతంత్య్రం లభించిందని, వారి త్యాగాల నుంచి స్ఫూర్తి పొంది సమాజాభివృద్ధిలో అందరూ ముందుకుపోవాలన్నారు. అలాగే డీఎస్పీ సుధాకర్ రెడ్డి తన కార్యాలయం వద్ద సీఐ చంద్రశేఖర్, ఎస్‌ఐలతో కలసి జెండా ఆవిష్కరించారు. పీపీసీఎస్‌లో రఘునాథ్, శాఖా గ్రంథాలయంలో విశ్రాంత ఉద్యోగులు, కళామందిరంలో తులసీనాథం నాయుడు, ఏపీ ఎన్జీఓల కార్యాలయంలో ఆ సంఘ నేతలు, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వద్ద జడ్జి శ్రీనివాసులు, ఎంఈఓ కార్యాలయంలో లీలారాణి, ఎస్సీ హాస్టల్ వద్ద వార్డెన్ సోమసుందర్‌రెడ్డి జెండావిష్కరణ చేశారు.మాజీ సైనికోద్యోగుల సంఘం పట్టణంలో భారీ బైక్‌ర్యాలీ నిర్వహించింది. పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో జేటీడీ నిర్వాహకులు 1991లో కార్గిల్ యుద్ధంలో అమరులైన విక్రమ్ స్ఫూర్తి ఫలకాన్ని ఏర్పాటు చేశారు. ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల విన్యాసాలు అబ్బురపరిచాయి. ఏపీ పెన్షనర్ల సంఘం, మార్కెట్ కమిటీ, పట్టణంలోని అన్ని పార్టీల కార్యాలయాల్లోనూ వేడుకలు నిర్వహించారు. విద్యార్థుల స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వార్డు సచివాలయాల్లో కౌన్సిలర్ల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణ, పట్టణ కన్వీనర్ జాఫర్, మాజీ కన్వీనర్ మండీ సుధా, మున్సిపల్ వైస్ చైర్మన్లు, రవి, రహీంఖాన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గంగవరంలో..

గంగవరం: మండలవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, స్కూళ్లలో ఆయా శాఖల అధికారులు, 18 గ్రామ సచివాలయాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, ఉద్యోగులు, గ్రామ వలంటీర్లు కలిసి గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో ఎంపీపీ వెంకటరమణ, జెడ్పీటీసీ పార్వతి, సర్పంచ్ చంద్రమ్మ, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద తదితరులు జాతీయ పతాకం ఎగురవేశారు.

పెద్దపంజాణిలో..

పెద్దపంజాణి: మండల పరిషత్‌కార్యాలయంలో ఎంపీపీ ఎస్.రెడ్డెప్ప, ఎంపీడీఓ అబ్దుల్ రహీమ్‌తో కలసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంబేడ్కర్ విగ్రహానికి తహసీల్దార్ లోకేశ్వరరావు, మాల మహానాడు నాయకుడు మంజునాథ్ తదితరులు నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు జాఫర్, సతీష్ రెడ్డి, రెడ్డి బాషా, పీఎస్ సుబ్రమణ్యం , ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వి.కోటలో..

వి.కోట: మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ యువరాజు దేశనాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జాతీయ పతాకం ఎగురవేశారు. అలాగే అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, కళాశాలలు, పాఠశాలలు, కార్యాలయాల్లోనూ వేడుకలు నిర్వహించారు. ఎంఈఓ చంద్రశేఖర్, సింగిల్ విండో చైర్మన్ గోపిరెడ్డి, ఏపీఓ అశోక్, పలువురు నాయకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి ఎమ్మెల్సీ భరత్ నివాళి

కుప్పం: పట్టణంలోని గాంధీ విగ్రహానికి ఎమ్మెల్సీ భరత్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్సార్ సీపీ కార్యాలయం, ఎంపీడీఓ, మున్సిపల్ ఆఫీస్, బాలికల ఉన్నత పాఠశాల, ఆర్ పేట్ స్కూల్, ఉర్దూ పాఠశాలలో ఆయన త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. విద్యార్థుల రిపబ్లిక్ డే సాంస్కృతిక కార్యక్రమాలు, దేశ భక్తి పాటలతో ఉర్రూతలూగించారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, జెడ్పీటీసీ శరవణ, ఎంపీపీ అశ్విని, మున్సిపల్ కౌన్సిలర్లు సయ్యద్ ఆలీ, ఎంఆర్ సురేష్, నాగరాజ్, గణపతి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ద్రవిడ వర్సిటీలో..

ద్రవిడ వర్సిటీ ప్రాంగణంలో ఉపకులపతి ఆచార్య కొలకలూరి మధుజ్యోతి జెండా ఎగరవేశారు. ఎన్‌సీసీ క్యాడెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అలాగే వర్సిటీలోని మహాత్మాగాంధీ, శ్రీ కృష్ణదేవ రాయులు, సరస్వతి, ఎన్‌టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశభక్తి గీతాలు ఆలపించారు. రిజిస్ట్రార్ వేణుగోపాల్ రెడ్డి, వివిధ శాఖల విభాగాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


రామకుప్పంలో..

రామకుప్పంలో..

రామకుప్పం: స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ సుబ్రమణ్యం, జెడ్పీటీసీ సభ్యుడు నితిన్ రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ శివకుమార్, విజలాపురం సచివాలయంలో సర్పంచ్, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, ఆయా సచివాలయాల్లో స్థానిక సర్పంచులు జాతీయ పతాకం ఎగురవేశారు. తహసీల్దార్ మురళి, ఎంపీడీఓ రాధాకృష్ణ, ఎంఈఓ నారాయణ, పార్టీ కో-కన్వీనర్ చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి మోహన్ నాయక్, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

గుడుపల్లెలో..

గుడుపల్లె: మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, పీహెచ్‌సీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల, సింగిల్ విండో, మోడల్ స్కూల్, గ్రామ సచివాలయాలు, స్కూళ్లలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులకు గణతంత్ర్య దినోత్సవంపై వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఎంపీపీ వరలక్ష్మి, జెడ్పీటీసీ క్రిష్ణమూర్తి, ఎంపీడీఓ తాజ్‌మస్రూర్, గురప్ప, ఎస్‌ఐ లక్ష్మీకాంత్, సింగిల్ విండో సీఈఓ మూర్తి పాల్గొన్నారు. అలాగే, పీఈఎస్ మెడికల్ కళాశాలలో ప్రిన్సిపల్ హెచ్‌ఆర్ కృష్ణారావు గాంధీ చిత్రపటానికి పూలమాల వేశారు. జాతీయ పతాకం ఎగురవేసి మాట్లాడారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ సుబ్రమణ్యం, రాజు, రాజ్‌కుమార్, బాలాజి, అధ్యాపకులు పాల్గొన్నారు.

శాంతిపురంలో..

శాంతిపురం: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జెడ్పీటీసీ శ్రీనివాసులు, దండికుప్పం జెడ్పీ హైస్కూల్లో రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి, రాళ్లబూదుగూరు పోలీస్ స్టేషన్ వద్ద ఎస్‌ఐ సుమన్ జాతీయ పతాకం ఎగురవేశారు. అలాగే అన్ని గ్రామ సచివాలయాల వద్ద వేడుకల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


పుంగనూరు: కోర్టు ఆవరణలో..



పుంగనూరు రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమీలో.., చౌడేపల్లె: జెండా ఆవిష్కరించి వందనం చేస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ, తహసీల్దార్, ఎంఈఓ తదితరులు


పులిచెర్ల: జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంపీపీ, అధికారులు, ప్రజాప్రతినిధులు


రొంపిచెర్ల: ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు


గుడుపల్లె: జాతీయ పతావిష్కరణలో ఎంపీపీ వరలక్ష్మి, అధికారులు, ప్రజాప్రతినిధులు

క్లుప్తంగా

వైఎస్సార్ సీపీని గెలిపించండి


అగరంలో ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గ

గుడుపల్లె: రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీని గెలిపించాలని ఎమ్మెల్సీ భరత సతీమణి దుర్గ కోరారు. శుక్రవారం మండలంలోని అగరం, సంగనపల్లె, సోడిగానిపల్లెలో ఆమె పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి మాటాల్డారు. మహిళలకు పసుపు, కుంకుమ, చీరలను అందజేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో అర్హులందరికీ రాజకీయాలు, పార్టీలకతీతంగా నవరత్న పథకాల ఫలాలు అందాయని, హంద్రీ-నీవా నీళ్లు కూడా అందుతున్నాయన్నారు. చంద్రబాబు పాలనలో జన్మభూమి కమిటీల దయాదాక్షిణ్యాలు లేనిదే పథకాలు అందేవి కావని ప్రజలకు గుర్తుచేశారు. చంద్రబాబు 35 ఏళ్లుగా కుప్పానికి ప్రాతినిధ్యం వహిస్తున్నా హైదరాబాద్‌లో నివాసం ఉంటూ ఇక్కడి ప్రజల బాగోగులను విస్మరించారని, ఈ పర్యాయం ఆయనకు ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పాలని అభ్యర్థించారు. వైఎస్సార్ సీపీని గెలిపిస్తే కుప్పానికి మంచి భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. క్క సారి అవకాశం ఇస్తే మంచి భవిషత్తు ఉంటుందన్నారు.

అన్నదానానికి విరాళం



చౌడేపల్లె: బోయకొండ గంగమ్మ ఆలయం వద్ద ఉచిత అన్న ప్రసాద కేంద్రం నిర్వహణకు శుక్రవారం అన్నమయ్య జిల్లా మదనపల్లెకు చెందిన డి.అశోక్ ఓతరెడ్డి రూ.50వేలు, పలమనేరుకు చెందిన సి.నాగిరెడ్డి రూ.12వేల చొప్పున విరాళాన్ని ఆలయ ఈఓ చంద్రమౌళికి అందజేశారు. కోరిన కోర్కెలు ఫలించడంతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు.. వీరిని ఆలయ అధికారులు సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

రైలు నుంచి పడి వ్యక్తి మృతి



కుప్పంరూరల్: రైలు నుంచి జారి పడి వ్యక్తి దుర్మరణం పాలైన సంఘటన మల్లానూరు - పచ్చూరు రైల్వేమార్గంలో సింగారపురం సమీపంలో గురువారం రాత్రి జరిగింది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ నాగ రాజు కథనం మేరకు.. సుమారు 45 ఏళ్ల వయస్సు కలిగి బ్లూ జెర్కిన్, బ్లాక్ ప్యాంటు ధరించి ఉన్న వ్యక్తి గురువారం రాత్రి రైలు నుంచి ప్రమాదవశాత్తు జారిపడి, మర ణించాడు. మృతుడు ఉత్తర భారత దేశానికి చెందిన వ్యక్తిగా రైల్వే పోలీసులు అనుమానిస్తున్నారు.

వాలీబాల్ జట్టుకు అభినందన



గంగవరం: ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గ స్థాయి క్రీడల్లో వాలీబాల్ టోర్నీ విజేతగా నిలిచిన గంగవరం హైస్కూల్ పూర్వ విద్యార్థులను హెచ్‌ఎం పరశురాం, టీచర్లు అభినందించారు. ఇక్కడి పూర్వ విద్యార్థులు శరత్, సతీష్, కాశి, అయ్యప్ప, వంశీ, నాగశరవణ, యశ్వంత్ వాలీబాల్ టోర్నీలో విజేతగా నిలిచి రూ.35 వేలను బహుమతిని అందుకోవడంతో వారిని శుక్రవారం అభినందించారు. జిల్లాస్థాయి పోటీల్లోనూ సత్తా చాటాలని ఆకాంక్షించారు.

ఇస్తిమా విజయవంతం


మాట్లాడుతున్న సలీం, అలీమ్‌బాషా, ఫక్రుద్దీన్

పుంగనూరు: అందరి సహకారంతో ఇస్తిమా కార్యక్రమం విజయవంతమైందని ముస్లిం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం అంజుమన్ కమిటీ అధ్యక్షుడు ఎంఎస్.సలీం, మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, సీమ జిల్లాల మైనారిటీ సెల్ ఇన్‌చార్జ్ ఫక్రుద్దీన్ షరీఫ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అన్ని ప్రభు త్వ శాఖలు తమకు ఎంతగానో సహకరించాయని, ప్రత్యేకించి మంత్రి పెద్దిరెడ్డి 20 ఎకరాల స్థలంలో ఇస్తిమా నిర్వహణకు ఏర్పాట్లను పరిశీలించి, ప్రోత్సహించారని, అలాగే ఎంపీ మిథున్‌రెడ్డి కూడా తనవంతు సహకారం ఇచ్చారన్నారు. కమిటీ కార్యదర్శి ఇబ్రహీం, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, ముస్లిం నేతలు న్యామత్, జాఫర్‌ఖాన్, ఆసిఫ్, ఆరిఫ్, సాద్, తాజ్, నూరుల్లా పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే బలిజల అభ్యున్నతి

- చంద్రబాబు మాయమాటలు, జిమ్మిక్కులు నమ్మొద్దు
- టీటీడీ బోర్డు మాజీ సభ్యులు పోకల అశోక్‌కుమార్


మాట్లాడుతున్న పోకల అశోక్‌కుమార్

పలమనేరు: రాష్ట్రంలో బలిజల అభ్యున్నతి కోసం వైఎస్సార్‌సీపీ చేసినంతగా గతంలో ఏ ప్రభుత్వమూ చేయలేదని టీటీడీ బోర్డు మాజీ సభ్యులు పోకల అశోక్‌కుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం స్థానికంగా ఓ కల్యాణ మండపంలో బాస్(బలిజ అభ్యుదయసేవా సంఘం)13వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పోకల మాట్లాడారు. బలిజలు ఐక్యంగా ఉంటేనే అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. ఉమ్మడి జిల్లాలోని మదనపల్లె, పుంగనూరు, పలమనేరులో శ్రీకృష్ణ దేవరాయల విగ్రహాల ఏర్పాటులో తమకు సహకరించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి బలిజలందరూ కృతజ్ఞతగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో బలిజల ఓట్ల కోసం చంద్రబాబు చెప్పే మాయ మాటలు, జిమ్మిక్కులను నమ్మరాదని, మేలు చేసిన వారెవరో గుర్తుంచుకోవాలని కోరారు. అనంతరం బలిజ కులంలోని సీనియర్ సిటిజన్లను సన్మానించారు. అలాగే, 15మంది పేద విద్యార్థులకు ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. బాస్ నాయకులు సుధాకర్, ఏకే మూర్తి, ఆకుల గజేంద్ర ప్రసాద్, చిత్తూరు మాజీ ఎమ్మెల్యే మనోహర్, కిరణ్‌రాయల్, ఏకే కిరణ్, బాలగురునాథ్, కోటి, రవి, వై శ్రీధర్, శశి, పగడాల ప్రవీణ్, పూల చైతన్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడాసామగ్రి, స్కూల్ బ్యాగులు వితరణ


మఠంలో ఆటవస్తువులను అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

శాంతిపురం: బెంగళూరుకు చెందిన ఆక్విస్ ఫైనాన్షియల్ సొల్యూషన్స్ సంస్థ మూడు ప్రభుత్వ పాఠశాలలకు క్రీడాసామగ్రి, విద్యార్థులకు స్కూల్ బ్యాగులను శుక్రవారం వితరణ చేసింది. గుండిశెట్టిపల్లె, మఠం, మఠంశాంతంపల్లె ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమాల్లో క్రికెట్, టెన్నికాయిట్, టెన్నిస్ కిట్లు, ఇతర క్రీడాసామగ్రిని, 95 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. గ్రామీణ విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని, ఆటల పట్ల ఆసక్తిని పెంచాలనే ఉద్దేశంతో ఈ వితరణ చేసినట్టు సంస్థ ప్రతినిధి అశ్వత్‌బాబు చెప్పారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్దన్న, విజయకుమార్, మురళి, ప్రభాకర్‌రెడ్డి, నాగభూషణనాయుడు, మహేంద్రరెడ్డి పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు


ప్రశంసాపత్రాలతో మున్సిపల్, సచివాలయ ఉద్యోగులు, మురళీనాథ్, సీఆర్పీ గీత, ఎంఈఓ లీలారాణి, ఏఎస్‌ఐ జయక్రిష్ణ, నరేష్, మహ్మద్ రఫీ


శ్రీనివాసులు, రామకుప్పం: బాబు, తహసీల్దార్ మాధవరాజు, ఈఎన్‌టి గణేష్, సుధాకర్ కుమార్


ఉదయభాస్కర్, అమృత కుమారి

పలమనేరు: పలమనేరు, కుప్పం, పుంగనూరు నియోజకవర్గాలకు చెందిన వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. చిత్తూరు, పలమనేరులో జరిగిన గణతంత్ర దినోత్సం లో కలెక్టర్ షణ్మోహన్, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, డీఎంఅండ్‌హెచ్‌ఓ ప్రభావతి, పలమనేరు ఆర్డీఓ మనోజ్‌కుమార్ తదితరుల చేతుల మీదుగా వీటిని అందుకున్నారు. ప్రశంశాపత్రాలు పొందిన వారిలో పలమనేరు మున్సిపల్ మేనేజర్ మొహిద్దీన్, కొత్తపేట వెల్ఫేర్ సెక్రటరీ లోకేష్, వార్డు ప్లానింగ్ సెక్రటరీ నిత్యానంద, శానిటేషన్ సెక్రటరీ దామోదర్, పారిశుధ్య కార్మికుడు మురళి, సుముద్రపల్లె వెల్ఫేర్ సెక్రటరీ మురళీనాథ్, ఎంఈఓగా లీలారాణి, సీఆర్పీ గీత ఉన్నారు.

వి.కోట: ఏఎస్‌ఐ జయక్రిష్ణ, ఎంపీడీఓ మహ్మద్ రఫీ, కొంగాటం పంచాయతీ పంచాయతీ కార్యదర్శి నరేష్ చిత్తూరు కలెక్టర్, జెడ్పీ చైర్మన్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

కుప్పం: చందం సచివాలయ సంక్షేమ, విద్యా సహాయకుడు శ్రీనివాసులు జెడ్పీ చైర్మన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

రామకుప్పం: విజలాపురం పంచాయతీ కార్యదర్శి బాబు, రామకుప్పం పీహెచ్‌సీ సీనియర్ అసిస్టెంట్ రమేష్, స్టాఫ్ నర్స్ శశికళ ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

మండలంలో ఉత్తములు వీరే!

చౌడేపల్లె: ఉత్తమ తహసీల్దార్‌గా మాధవ రాజు, ఆర్‌ఐగా సుధాకర్ నాయక్, వీఆర్వో వేణు, వీఆర్‌ఏగా రెడ్డిరత్న, సీఓగా మురళి శుక్రవారం పలమనేరు సబ్ డివిజినల్ కార్యాలయంలో ఆర్డీఓ ఎన్.మనోజ్‌రెడ్డి చేతుల మీదుగా, చిత్తూరులో కలెక్టర్ నుంచి డీటీ మాధవి, డీఅండ్‌ఎంహెచ్‌ఓ ప్రభావతి నుంచి 108 ఈఎన్‌టీ గణేష్ ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

సోమల: ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా సుధాకర్ కుమార్ చిత్తూరులో డీపీఓ లక్ష్మి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.

సదుం: చెరుకువారిపల్లె పీహెచ్‌సీకి చెందిన ఎంపీహెచ్‌ఈఓ ఉదయభాస్కర్ డీఎంహెచ్‌ఓ ప్రభావతీదేవి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి రవిరాజా చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

పులిచెర్ల(కల్లూరు): పులిచెర్ల మండలం కల్లూరు-2 అంగడీవాడీ కార్యకర్త అమృత కుమారి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.